TGTEL/25/A1907

అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :16 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.10.08.2025 పేజీలు : 4, వెల:రూ.1.00

# గిరిజనుల హక్కుల్ని కాపాడుకుందాం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రపంచ ఆదివాసీ దినోత్సవమంటే ఒక పండుగ మాత్రమే కాదనీ, అది వారి హక్కుల్ని కాపాడుకునే దీక్షా దినమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని కొమురంభీం ఆదివాసీ భవన్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డప్పుచప్పుళ్లతో కొమురంభీం ఆదివాసీ భవన్ హోరెత్తింది. వివిధ గిరిజన తెగలు తమ సంప్రదాయ కళా నృత్య ప్రదర్శనలు ప్రదర్శించాయి. గిరిజన, ఆదివాసీలతో కలిసి బోనమెత్తిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విల్లును ఎక్కుపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రతి యేటా ఆగస్టు 9న జరుపుకుంటారనీ, దీన్ని ధీర దినోత్సవం అని కూడా పిలుస్తారని తెలిపారు. సంస్కృతీ సంప్రదాయాలు సహజ వనరుల పరిరక్షణలో ఆదివాసీల పాత్ర మానవజాతి అందించిన అమూల్యమైన జ్ఞానం వారసత్వాన్ని గుర్తించి గౌరవించడమే ఈ దినోత్సవ లక్ష్యమని చెప్పారు. 1994లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిందని గుర్తు చేశారు. గిరిజనులు, ఆదివాసీలు తినే సజ్జలు కొర్రలు ఇప్పుడు అన్ని వర్గాల వారూ తింటున్నారని తెలిపారు. ఆదివాసీలు సాగు చేసుకునే భూముల జోలికి వెళ్లొద్దని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని గుర్తుచేశారు. భూములపై పూర్తి హక్కులు ఉండేలా వారికి పట్టాలు ఇస్తున్నారని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి 10 రోజుల ముందే ఏర్పాట్లు చేసి 10 వేల మందితో ఈ కార్యక్రమం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో 32 గిరిజన తెగలున్నాయనీ, జనాభాలో 9.08శాతం మంది షెడ్యూల్డ్ తెగలున్నారని తెలిపారు. ఎస్టీఎస్డీఎఫ్ కింద వారికి రూ.17,168 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని గుర్తుచేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది అత్యధికమన్నారు. గిరిజన సంక్షేమ శాఖకు రూ. 6,860 కోట్లు కేటాయించిందన్నారు. అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఏ) కింద ఉన్న భూములకు సోలార్ పంపుల ద్వారా సాగు సౌకర్యం కల్పించామన్నారు. రోడ్ల సౌకర్యంతో పాటు విద్యా, వైద్యం తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వివరించారు. సీతక్క మాట్లాడుతూ ఎంత ఉన్నత స్థాయికి వెళ్లినా మన అస్తిత్వం మర్చిపోవద్దని చెప్పారు. గతంలో గిరిజనులు, ఆదివాసీల తిండి గురించి చాలా మంది తప్పుగా మాట్లాడేవారని గుర్తు చేశారు. పేదోళ్లు వెనుకబడ్డ వాళ్లు తినే తిండి అని హేళన చేసేవారన్నారు. ఇప్పుడు అదే తిండి స్టార్ హోటళ్లలో మెనూలో భాగమయ్యాయని చెప్పారు. దీన్ని బట్టి మన



పూర్వీకులు ఆహారపు అలవాట్లు ఎంత గొప్పవో అర్థమవుతుందని వివరించారు. ఎవరైనా గట్టిగా బలంగా ఉండాలంటే ఆదివాసీ ప్రాంతాల్లో బతకాలని సూచించారు. గిరిజనుల అభివృద్ధి కోసం సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచారని గుర్తుచేశారు. గిరిజన ఆవాసాలకు ప్రభుత్వం సోలార్ పవర్ ఇస్తోందని తెలిపారు. ఆదివాసీలం గిరిజనులం అని చెప్పుకునేందుకు ఎవరూ భయపడొద్దని, జాతిని గురించి గొప్పగా గర్వంగా చెప్పుకోవాలని సూచించారు. గిరిజనులకు, ఆదివాసీలకు చదువు లేదనే స్థాయి నుంచి ఈ సారి ఇంటర్, పది ఫలితాల్లో స్టేట్ ర్యాంకుల స్థాయికి వారు చేరారని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ రాంచంద్ర నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేండ్లుగా ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. గిరిజన శాఖను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, ట్రై కార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్ డాక్టర్ వీఎస్ అలగు వర్షిణి, గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ వి సర్వేశ్వర్ రెడ్డి, ట్రైకర్ జీఎం శంకర్‌రావు, జీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి కె సీతాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గేట్ వే ఆఫ్ హైదరాబాద్





హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌ను బహుళ ప్రయోజనాలుండేలా అత్యంత అధునాతనంగా నిర్మించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను అదేశించారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారం గా హిమాయత్‌సాగర్ గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్ఆర్‌పై 'గేట్ వే అఫ్ హైదరాబాద్' నిర్మించాలని సూచించారు. ఓఆర్ఆర్‌కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివద్ధి చేసి మరోవైపున బాపూఘాట్ వైపు భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని చెప్పారు. అందుకు తగినవిధంగా డిజైన్లు రూపొందించాలని సీఎం అదేశించారు. ఓఆర్ఆర్‌కు ఒక వైపున ఉండే ఎకో థీమ్ పార్క్.. మరో వైపుననిర్మించేఐకానిక్ టవర్‌కు చేరుకునేందుకు ప్రయాణాలకు వీలుగా ఎలివేటెడ్ గేట్ వే నిర్మించి దాన్ని 'గేట్ వే అఫ్ హైదరాబాద'గా డిజైన్ చేయాలని సూచించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ఏరియాను వరల్డ్ క్లాస్‌జోన్‌గా అందరిని ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని చెప్పారు. హిమాయత్‌సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్డు నుంచి అత్తాపూర్‌వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలనీ, గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్‌లా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా గాంధీ సరోవర్‌కు చేరుకునేలాఈ కనెక్టివిటీ ఉండాలన్నారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ పరిస్థితులను బట్టి ప్రపంచంలోనే అత్యంత ఎత్తుగా నిర్మించాలని చెప్పారు.

తాగునీటితోపాటు..

తాగునీటితోపాటు వరదనీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఉండాలనీ, వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్ట్ నమూనాలుపరిశీలించాలని సీఎం చెప్పారు. ఉస్మాన్‌సాగర్ హిమాయత్‌సాగర్ తాగునీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు మరింత సమర్థంగా వినియోగించుకునేలా ప్లానింగ్ చేయాలన్నారు.స్థలం వథా కాకుండా మూసీ పరివాహక ప్రాంతం ఇరువైపులా అండర్‌గ్రౌండ్‌లో భారీగా వాటర్ స్టోరేజీ సంపు నిర్మించే సదుపాయాలు, అక్కడి నుంచి వాటర్ ట్రాన్స్‌పోర్ట్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గాంధీసరోవర్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివద్ధి చేసే పనులకు వాటర్‌ఫ్లో స్టడీస్ పక్కాగా చేసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను అదేశించారు.

# ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్లు

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: గ్రామ పంచాయతీ భవనం నుంచి రాష్ట్ర సచివాలయం వరకు అన్ని ప్రభుత్వ భవనాలపై సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. శనివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ నుంచి ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్‌మిట్టల్, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ, టీజీ రెడ్కో సీఎమ్‌డీ వీ అనీల తదితరులు పాల్గొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం అమలును వేగవంతం చేయాలనీ, దానికోసం ఆర్వోఎఫ్ఆర్ భూముల వివరాలు పంపాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం చెప్పారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్‌లకు సంబంధించిన మ్యాపింగ్ ప్లాన్లు హైదరాబాద్‌కు పంపాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచే పంపిస్తామని తెలిపారు. దీనికి సంబంధించి కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఏవైనా ఉన్నా, వాటిని కూడా కలెక్టర్లు హైదరాబాద్‌కు పంపవచ్చని చెప్పారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఒక ప్రశ్నావళిని పంపిస్తామనీ, వివరాలు దానిలో నమోదు చేసి, వారంరోజుల్లో విద్యుత్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు.

ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం ఆయా ప్రభుత్వ భవనాల వివరాలను పంపాలని చెప్పారు. నీటిపారుదల, రోడ్లు భవనాల శాఖల పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉ




న్నాయనీ, వాటి వివరాలు కూడా పంపాలని కలెక్టర్లకు సూచించారు.

సోలార్ పంప్‌సెట్లు ఏర్పాటు చేయండి

ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్వోఎఫ్ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందనీ, ఆ భూముల్లో నల్లమల డిక్లరేషన్ ద్వారా ఇందిరా సౌర గిరి జల వికాస పథకాన్ని అమలు చేయాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు. ఈ పథకం ద్వారా ఆయా భూముల్లో ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ పద్ధతిని ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించామనీ, ఈ నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు వారంలోగా పంపాలని చెప్పారు. వీటిపై ఎలాంటి సందేహాలు ఉన్నా విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీతో పాటు విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) సీఎమ్‌డీలను సంప్రదించాలని సూచించారు.

# హిట్లర్ వారసులతో అప్రమత్తత అవసరం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: దేశంలో హిట్లర్ వారసుల పాలన కొనసాగు తోందనీ, వారి పట్ల ప్రజాస్వామ్య, లౌకికవాదులు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్‌రాజ్ పిలుపునిచ్చారు. తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో "వైషమ్యాల సుడిలో వైవిధ్య భారతం" అనే అంశంపై శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ స్మారకోపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ప్రకాశ్‌రాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో విభిన్న మతాలు, కులాలు, జాతుల మధ్య వైషమ్యాలు పెంచి పోషిస్తూ అధికార పీఠాన్ని సుస్థిరం చేసుకునే ఒదుకు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని పిలుపుని చ్చారు. ఆకలి, నిరుద్యోగం, అవినీతి, అక్రమాలు తదితర సమస్యలను కప్పిపుచ్చే క్రమంలో ధర్మం, కులం, జాతి ప్రమాదంలో పడ్డాయంటూ ప్రజలను ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆక్షేపించారు. వాటన్నింటి రక్షించే కాంట్రాక్ట్ తమకే ఇవ్వాలంటూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. కొంతమందికి జెనోఫోబియా అనే వ్యాధి పట్టుకుందనీ, వాడు మనవాడు కాదు, వీడు మన జాతి వాడు కాదంటూ నేటి తరం నరనరాల్లో విషాన్ని నింపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాట్సాప్ యూనివర్సిటి లాంటి ప్రచార మాధ్యమాల పట్ల జాగ్రత్తగా




ఉండాలని సూచించారు. ఉన్నది లేనట్టుగా, లేనిది ఉన్నట్టు చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ ఫైల్స్, నిజాం ఫైల్స్ లాంటి సినిమాలు ఆ కోవలోనివేనని గుర్తుచేశారు. బ్రిటీష్ పాలకులు అనుసరించిన విభజించు పాలించు విధానాన్ని అమలు చేసేందుకు అన్ని సాధనాలను వాడుకుంటున్నారని విమర్శించారు. ప్రస్తుతం దేశంలో కమ్యూనల్, టారిఫ్ వార్‌లు నడుస్తున్నాయని వ్యాఖ్యానించారు. తమను తాము కాపాడుకునేందుకు పాకిస్తాన్, ముస్లింలు, ఆపరేషన్ సిందూర్, పుల్వామా లాంటి ఘటనలను నిత్యం సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజలను విడగొట్టేందుకు దేశాన్ని పాలిస్తున్న మహాప్రభువులు చేస్తున్న కుట్రలు, కుతంత్రాలను యువత తిప్పికొట్టాలని పిలునిచ్చారు. కులం, మతం, భాష లేకుండా ప్రకృతిలో అనేక జంతు, జీవ రాశులు జీవిస్తున్నాయనీ, వాటిని ఆదర్శంగా తీసుకొని మనిషి మనిషిగా బతకాలని హితవు పలికారు. "మట్టిపనికైనా మనవాడే కావాలి.

వెలుగుతున్న జ్యోతికన్నా వెలిగించిన అగ్గిపుల్లే గొప్పది. తెలంగాణ ఉద్యమాన్ని వెలిగించి సాకారం చేసిన అగ్గిపుల్ల ప్రొఫెసర్ జయశంకర్. చివరి వరకు పరమత సహనాన్ని పాటించిన వ్యక్తి. ఆయన స్ఫూర్తితో కులమతాలకతీతంగా సహజీవనం సాగించాలి" అని ప్రకాశ్‌రాజ్ ఈ సందర్భంగా సూచించారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఒకప్పుడు ప్రజా చైతన్యానికి ప్రతీకలుగా ఉన్న విశ్వవిద్యాలయాలు క్రమంగా తమ స్వయంప్రతిపత్తిని కోల్పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీసీగా ఉన్న కాలంలో జయశంకర్ కాకతీయ యూనివర్సిటీని గొప్ప విద్యాకేంద్రంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఒక వైపు తెలంగాణ ఉద్యమకారుడిగా, మంచి విద్యావేత్తగా పాఠాలు చెబుతూ చివరి వరకు నిబద్ధతతో పని చేశారని గుర్తు చేశారు. ప్రముఖ కవి అంపశయ్య నవీన్, ప్రొఫెసర్ శివలింగ ప్రసాద్, శ్రీధర్ దేశ్‌పాండేలకు జయశంకర్ స్ఫూర్తి అవార్డులను ఈ సందర్భంగా ప్రకాశ్‌రాజ్, హరగోపాల్ చేతుల మీదుగా అందజేశారు.

# మహిళా హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మహిళా హక్కులే సామాజిక హక్కులని రాజ్యసభ మాజీ సభ్యులు, ఐద్వా జాతీయ నాయకురాలు మాలిని భట్టాచార్య అన్నారు. ఎస్‌టీఎఫ్ఐ రజతోత్సవ మహాసభల సందర్భంగా శనివారం కోల్‌కతాలో ఆ సంఘం జాతీయ నాయకులు బదరున్నీసా అధ్యక్షతన మహిళా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన భట్టాచార్య మాట్లాడుతూ మహిళల హక్కులు కాపాడడం కోసం దేశవ్యాప్త ఉద్యమం జరగాల్సిన అవసరముందని తెలిపారు. మహిళలు, బాలికలపై లైంగిక దాడులు, హత్యలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది కోల్‌కతాలో ఆర్జీకార్ మెడికల్ కాలేజీలో డాక్టర్‌పై జరిగిన లైంగిక దాడి, హత్య మహిళలపై దాడుల పరంపరను సూచిస్తోందన్నారు. కోల్‌కతా ఘటన జరిగి సరిగ్గా ఏడాది గడిచినా, బాధిత కుటుంబానికి ఇప్పటికీ న్యాయం జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. మహిళలను భయభ్రాంతులకు గురి చేయడం, ఇంటికే పరిమితం చేయడం, నిరంతరం మగవారిపై ఆధారపడి ఉండేలా చేయడం లాంటి అనాగరిక భావజాలం భారత సమాజంలో నెలకొన్నదనీ, దానికి మూలం మను ధర్మశాస్త్రంలో ఉన్నదని వివరించారు. ఈ ఆలోచనా విధానం తిరిగి పురివిప్పుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దేశ ప్రగతికీ, సమాజాభివృద్ధికి ప్రమాదమని హెచ్చరించారు. సమాజంలోని మహిళలు, శూద్రులను మను ధర్మం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందనీ, అణచివేతకు గురి చేసిందనీ, కులాల మధ్య అంతరాలు సృష్టించిందని విశదీకరించారు. ప్రస్తుతం మహిళా శ్రమ శక్తి తగ్గుతున్నదనీ, వారికి ఉద్యోగాలు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక, కార్పొరేట్ రంగాల్లో పనిచేస్తున్న మహిళలు పురుషుల కన్నా తక్కువ వేతనాలు పొందుతున్నారనీ, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని




డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను నిరసిస్తూ సాగిస్తున్న అన్ని రకాల ఉద్యమాల్లో (కార్మిక, రైతాంగ ఉద్యమాలు, ఉద్యోగులు, టీచర్ల ఉద్యమాల్లో) మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. కొంతమంది నాయకులు మహిళలు వేసుకున్న డ్రెస్‌లపై కామెంట్ చేస్తూ వారిని కించపరిచేలా మాట్లాడుతుండటం విచారకరమన్నారు. మహిళలు బయటకు రాకుండా, ఉద్యోగాలు చేయకుండా ఉంటే దాడులు జరగవని చెప్పడం వంటి మనువాద సూత్రాలున్నాయని ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఎఫ్ఐ జాతీయ నాయకులు అరుణ కుమారి, చారులత, సిహెచ్. దుర్గ భవాని, శాంతి కుమారి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, ప్రధాన కార్యదర్శి కే వెంకట్, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, మహిళ నాయకులు నాగమణి, జ్ఞాన మంజరి, శారద తదితరులు పాల్గొన్నారు.

# సీఎం నివాసంలో ఘనంగా రక్షాబంధన్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ సీఎంకు రాఖీలు కట్టారు. రాష్ట్రంలోని మహిళల కోసం అనేక పథకాలను రూపొందించి, అమలు చేస్తున్న సీఎంకు రాఖీలు కట్టటం తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని వారు ఈ సందర్భంగా తెలిపారు. మహిళా కమిషన్ చైర్మెన్ నేరెళ్ల శారద, వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ సుజాత, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, బీసీ కమిషన్, విద్యా కమిషన్, శిశు సంక్షేమాభివృద్ధి కమిషన్, రైతు కమిషన్‌కు చెందిన మహిళా సభ్యులు, ఇతర మహిళా నాయకులు, బ్రహ్మకుమారీస్ బంద సభ్యులు సీఎం రేవంత్‌కు రాఖీలు కట్టారు. వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.



## బంధాలను, బంధుత్వాలను, అన్నాచెల్లెళ్ల.. అక్కాతమ్ముళ్ల ప్రేమానురాగాలను చాటిచెప్పే పండుగ రాఖీ పౌర్ణమి అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రాఖీ పండుగ సందర్భంగా ఆదిలాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు ఆయన సోదరీమణులతో పాటు మహిళలు రాఖీ కట్టారు. అనాదిగా వస్తున్న సంప్రదాయాలు ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## యాదవ సంఘ భవనా నిర్మాణానికి కృషి చేస్తా - ఆడే గజేందర్

### ఆడే గజేందర్ మర్యాద పూర్వకంగా కలిసిన గిర్నూర్ యాదవ సంఘం సభ్యులు



యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆడే గజేందర్ సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ . నేరడిగొండ మండలంలోని క్యాంప్ కార్యాలయంలో బజార్హత్నూర్ మండలంలోని గిన్నూర్ యాదవ సంఘ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా వారు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు, ముఖ్యంగా సంఘ భవనా నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు, సానుకూలంగా స్పందించి ఆడే గజేందర్ గారు త్వరలోనే సంఘ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు కలిసిన వారిలో జక్కుల గంగయ్య ,గొర్లనాగు రమేష్ ,బండివర్ మహేందర్, లక్కం నారాయణ ,గొల్ల వెంకటేష్, రేఖ సతీష్ , రేఖ శ్రీనివాస్ ,ఎల్కు శ్రీనివాస్, జంగిడి చంద్రశేఖర్ ,గొల్ల నాగు లక్ష్మణ్, మేకల శ్రీకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కపెల్లి లక్ష్మణ్,ఎండి సద్దాం, తదితరులున్నారు.

## రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సౌర ఫలకాలు ఏర్పాటు చేయనున్నట్టు ఉపముఖ్యమంత్రి, ఫైనాన్స్, ప్లానింగ్, ఎనర్జీ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. జిల్లాల వారీగా ప్రభుత్వ భవనాల వివరాలు, నెలవారీ విద్యుత్ వినియోగం, బిల్లులను వారంలోగా సమర్పించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఇతర శాఖ భవనాలపై కూడా సౌర ఫలకాలు అమర్చనున్నట్టు ఉపముఖ్య మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, టీజీ రెడ్ కో ఎండి ఎల్. శ్రీనివాస్, ఏపిడి నాగవర్ధన్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల రాజ్యాంగ హక్కులను అమలు చేయాలి...


### ఏజెన్సీ లో ఆదివాసీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి పూసం సచిన్ TAGS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



సమావేశంలో మాట్లాడుతున్న పూసం సచిన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేసి ఏజెన్సీ లో గిరిజన యువత కు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (TAGS) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని TAGS TAVS ఆధ్వర్యంలో సంయుక్తంగా జిల్లా కేంద్రం లో భారీ ర్యాలీ నిర్వహించి, జడ్పీ సమావేశ మందిరం లో జరిగిన సభలో మాట్లాడారు.. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీలను వనవాసీలుగా చిత్రికరించేందుకు చూస్తుందని ఆదివాసీలు వనవాసీలు కాదని ఆదివాసీలు ఈ దేశ మూలవాసులు అనే విషయాన్నీ బీజేపీ ప్రభుత్వం గ్రహించాలని డిమాండ్ చేశారు. అడవుల ప్రయివేటికరణ పేరుతో అడవులనుండి ఆదివాసీలను దూరం చేసే విధానాలు మానుకోవాలని హెచ్చరించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆవలంబిస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకం ఆదివాసీలను చైతన్యం చేస్తూ పోరాటాలను ఉదృతం చేస్తామని తెలిపారు. ఆదివాసీ అమరుల స్ఫూర్తి తో ఉద్యమాలకు సన్నద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ లో వందశాతం ఆదివాసీలకు రిజర్వేషన్ కల్పించే GO 3 ను పునరుద్దరణ చేయాలని, 1/70, పిసా, చట్టాలను పక్కాగా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతం లో వైద్య సౌకర్యాలు మెరుగు పర్చాలని, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతల రవీందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లంకా రాఘవులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ TAVS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్రం తనుష్ TAGS జిల్లా అధ్యక్షులు ఉయిక విష్ణు, రాష్ట్ర కమిటీ సభ్యులు మడవి నాగోరావ్, కొట్నాక్ పుష్పలత జిల్లా నేతలు కొట్నాక్ సక్కు, కుంర భీంరావు, మేస్రం నర్మదా, మడవి మానిక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెళ్ళ అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్.. బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రాఖీ పౌర్ణమి సందర్బంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి బోరంచు ప్రశాంత్ రెడ్డి రాఖీ కట్టిన సోదరిగన్ను రమాదేవిరక్షాబంధన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు

## ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి క్షమాపణ చెప్పాలి..



జన్నారం : అమృత్ తెలంగాణ: ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవా లక్ష్మీ ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీర శ్యాం నాయక్ పై చేసిన దాడిని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జన్నారం మండల శాఖ ఆధ్వర్యంలో ఖండిస్తున్నామని ఆ సంఘం జన్నారం అధ్యక్షులు అజ్మీరా బీమ్లాల్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పత్రికా విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మి వెంటనే క్షమాపణ కోరాలన్నారు.బంజారా సమాజంతోనే ఎమ్మెల్యే గా గెలిచి నేడు లంబాడి బిడ్డ పై బహిరంగ సభ లో దాడి చేయడం సరి కాదన్నారు. సేవాలాల్ జయంతి రోజు కూడా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మైక్ వదిలేసి బంజారా/లంబాడి సమాజానికి అవమాన పరిచారు. అయినప్పటికీ లంబాడా సమాజం ఓపిక తోనే ఉన్నారని గుర్తు చేశారు. ఒక ఎమ్మెల్యే హెూదాలో ఉండి ఇలా ప్రవర్తించడం సరి కాదన్నారు. బంజారా/ లంబాడి నాయకులు అంటే మీకు అంత చిన్న చూపా.. ఎమ్మెల్యే అంటే స్థానిక ప్రజలు అందరినీ దృష్టిలో పెట్టుకొని తమ పాలన ఉండాలి కానీ ఇలా చేయడం తగదన్నారు. వెంటనే కోవలక్ష్మి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు..

## అదిలాబాద్ జిల్లాలో విద్యా సంస్థలలో జరిగిన అసభ్య ప్రవర్తన సంఘటనలపై తీసుకున్న చర్యలు జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ జిల్లాలో రెండు విద్యా సంస్థలలో చోటుచేసుకున్న బాలలపై అసభ్య ప్రవర్తనలకు సంబంధించి జిల్లా పాలన యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకుంది.

సంఘటనలు:

1 తంసి మండలంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు సమాచారం అందిన నేపథ్యంలో, అతనిపై POCSO చట్టం కింద కేసు నమోదు చేసి FIR నమోదు చేయబడింది.

2. అదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లోని ఒక కోచ్ విద్యార్థిపై అసభ్యంగా ప్రవర్తించాడని బాధిత విద్యార్థి తల్లి ఫిర్యాదు చేసింది. విచారణ అనంతరం, ఆ కోచ్‌పై కూడా POCSO చట్టం ప్రకారం కేసు నమోదు చేయబడి FIR దాఖలైంది

చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (CWC) స్పోర్ట్స్ స్కూల్ ఘటన పై విచారణ జరిపి టెర్మినేట్ చేయాల్సింది గా ఆదేశాలు జారీ చేయడం జరిగింది మరియు తాంసి పాఠశాల ఉపాధ్యాడు పై శాఖ పర మైన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.

తీసుకున్న చర్యలు:

తంసి స్కూల్ ఉపాధ్యాయుడిని తాత్కాలికంగా సస్పెండ్ చేశారు.

స్పోర్ట్స్ స్కూల్ కోచ్‌ను ఉద్యోగం నుండి తొలగించారు (Termination).

ఉపాధ్యాయులు పాటించవలసిన ప్రవర్తనా నియమాలు (POCSO చట్టం ప్రకారం):

1. వృత్తిపరమైన హద్దులు:

అవసరం లేని శారీరక స్పర్శ చేయరాదు.

వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు (ఫోన్ నంబర్, సోషల్ మీడియా లింకులు).

2. పారదర్శక వ్యవహారం:

పిల్లలతో ఒంటరిగా మూసివేసిన గదిలో ఉండకూడదు.

పాఠశాల ఆమోదించిన కమ్యూనికేషన్ మార్గాలకే పరిమితంగా ఉండాలి.

3. గౌరవప్రదమైన భాష:

అసభ్య వ్యాఖ్యలు, లైంగిక జోకులు, హావభావాలు వాడరాదు.

దుస్తులు, శరీరం గురించి వ్యాఖ్యానించరాదు.

4. లింగసామ్య ప్రవర్తన:

విద్యార్థుల వ్యక్తిగత, సాంస్కృతిక పరిమితులకు గౌరవం ఇవ్వాలి.

5. సురక్షిత ఫిర్యాదు వాతావరణం:

విద్యార్థులు భయపడకుండా ఫిర్యాదు చేయగల వాతావరణం కల్పించాలి.

అన్ని ఫిర్యాదులను నిష్పక్షపాతంగా పరిశీలించి, అవసరమైతే POCSO కమిటీకి నివేదించాలి.

6. పాఠశాల వెలుపల జాగ్రత్తలు:

విద్యార్థుల ఫోటోలు/వీడియోలు వ్యక్తిగత మొబైల్‌లో భద్రపరచరాదు.

7. అవగాహన – శిక్షణ:

ఉపాధ్యాయులు తప్పనిసరిగా POCSO చట్టంపై శిక్షణ పొందాలి.

ఫిర్యాదు చేయకపోవడం కూడా చట్టరీత్యా శిక్షార్హం కావచ్చునని కలెక్టర్ తెలిపారు.

## ఆదివాసుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది - ఆడే గజేందర్

### ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు - ఆడే గజేందర్

### ఆనందంగా గిరి'జనం! - ప్రజా పాలనలో అడవి బిడ్డల సంక్షేమం భేష్ - ఆడే గజేందర్



కొమురం భీం అమరే అంటూ నినాదాలు చేస్తున్న ఆడే గజేందర్



ఆడే గజేందర్ స్వాగతం పలుకుతున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నేరడిగొండ మండల కేంద్రంలో రాజ్ గోండ్ సేవా సమితి ఆధ్వర్యంలో నేరడిగొండ పట్టణ కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు. మొదటగా ఆడే గజేందర్ గారు కొమరం భీం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి, ఆయన ఆశయాలు కొనసాగిద్దాం అని నినాదాలు చేశారు ఆడే గజేందర్ మాట్లాడుతూ మానవ మనుగడకు దారులు చూపిన మూలవాసులు “ఆదివాసీలు” అడవి తల్లికి తోడుండే అసలైన భూమి పుత్రులు గిరిజనులన్నారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఆరంభమైందన్నారు, జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుక్షణం కృషి చేస్తోందన్నారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని ఏ అవసరం ఉన్న ఎల్లపుడు అందుబాటులో ఉంటానని, ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే , దాని పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ గోండ్ సేవ సమితి గౌరవ అధ్యక్షుడు ఆత్రం సోనే రావు, అధ్యక్షుడు ఆత్రం నాగేష్, ఉప అధ్యక్షుడు గోడం అమృత్, ప్రధాన కార్యదర్శి జగన్ ప్రకాష్, సంయుక్త కార్యదర్శి దుర్వ లాలూ రాం ప్రచార కార్యదర్శి పెందుర్ మారుతి , సంస్కృత కార్యదర్శి అర్క యాదవ్ రావు పటేల్, కోశాధికారి మండడి గంగారాం, సలహాదారులు భీం రావు పటేల్, పెందుర్ నర్సయ్య, పెండుర్ బండు,యండి సద్దాం, మౌలానా,విలాస్ తదితరులు పాల్గొన్నారు

## జాల్ జమిలి జంగల్ ఆదివాసీల పోరాట యోధుడు కొమురం బీమ్

### ప్రపంచ ఆదివాసీ దినోత్సవం....





ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా

నిర్మల్ జిల్లా సారంగాపూర్ ఆగస్టు 9 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండల కేంద్రం లోని బస్టాండ్ సమీపంలో గల ఉన్న కొమురంబీమ్, విగ్ర హానికి సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాల వేసి కొమురం బీమ్ జయంతి ని జరిపినరు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజు నర్సయ్య మాట్లాడుతు కొమురం బీమ్ ఆదివాసీల పోరాట యోధుడు తెలంగాణ పూర్తి నాయకుడు ఆయన చేసిన సేవలు కొనియాడారు సాధిద్దాం అనుకుంటు నినాదాలు చేసినారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్, సారంగాపూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఆది, మండల ప్రముఖ న్యాయవాది కేవిఎన్ఆర్ ట్రస్ట్ స్థాపకుడు కోర్వ నవీన్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ జగదీశ్వర్, అడెల్లి టెంపుల్ డైరెక్టర్ బట్టు భోజన్న, మాజీ అడెల్లి టెంపుల్ చైర్మన్ ఉట్లరాజేశ్వర్,మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, మండల కాంగ్రెస్ నాయకులు కేకే రావు, భూమన్న, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కొనసాగుతున్న వైద్య శిబిరం

వీర్నపల్లి : అమృత్ తెలంగాణ: వీర్నపల్లి మండలం భూక్య తండా, రాసిగుట్ట తండలో ఉమ్మడి మద్దిమల్ల గ్రామాల్లో మండల వైద్యాధికారిణి స్నేహ అధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఇంటింటికీ తిరిగి జ్వర సర్వే చేసి, మందులు పంపిణీ చేశారు. నీటి తొట్టిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ హెచ్ పీ బాల కృష్ణా, ఆకాష్ మాట్లాడుతూ గ్రామాల్లో 64 మందికి పరీక్షలు చేశామన్నారు .

## రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది..

వేములవాడ : అమృత్ తెలంగాణ: వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ప్రజాహిత బ్రహ్మ కుమారి ఈశ్వరియా విశ్వవిద్యాలయ రాజా యోగ శిక్షణ కేంద్ర సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చెల్లెలు లీల స్వయంగా రాఖీ కట్టారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, అక్క-తమ్ముడు, అన్న-చెల్లెళ్ళ మధ్య అపారమైన ప్రేమకు ప్రతీక అయిన రాఖీ పండుగ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పర్వదినమని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి మహిళా జీవితంలో ఆనందం నింపాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



# ఆగష్టు 13వ తేదీ లోపు రైతు భీమా నమోదు దరఖాస్తు చేసుకోవాలి





ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం లోని కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, తదితరులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆగష్టు 13వ తేదీ లోపు రైతు భీమా నమోదు దరఖాస్తు చేసుకోవాలి ఆదిలాబాద్ జిల్లా : జిల్లా పరిధిలోని కొత్త పట్టా పాస్ బుక్కు కలిగిన రైతులు ఆగస్టు 13వ తేదీ లోపు రైతు భీమాకు దరఖాస్తు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి సూచించారు. 2024-25 సంవత్సరం లో జూన్ 5వ తేదీ వరకు కొత్తగా పాస్‌బుక్కు పొందిన రైతులు రైతు భీమా పథకం 2025 పాలసీ సంవత్సరం లో చేరడానికి దరఖాస్తు అవసరమని తెలిపారు. జిల్లా లోని 21 మండలల 101 రైతు వేదికల్లో 2025 సంవత్సరానికి గాను రైతు భీమా నమోదు కార్యక్రమాన్ని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు చేపడతారు అని తెలిపారు. ఇంతకుముందు పాస్‌బుక్ ఉ?ండిన రైతు భీమా నమోదు చేసుకొని 18 నుండి 59 సంవత్సరాలలోపు వయస్సు గల పథకదారులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇంతకుముందు నమోదు చేసుకున్న రైతులు ఎలాంటి దరఖాస్తు అవసరం లేదని తెలిపారు. అలాగే ఇంతకుముందు సంవత్సరాలలో రైతు భీమా నమోదు చేసుకున్నా ఇప్పుడు మార్పులు చేసుకోవలసిన రైతులు ఆగష్టు 12వ తేదీ లోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మార్పులు చేయించుకోవచ్చని తెలిపారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆదివాసి పోరాటాలను భావితరాలకు తెలియజేయాలంటే గ్రామ గ్రామాన ఉద్యమ వీరుడు. కొమరం సూర్ విగ్రహాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదిమ గిరిజన కోలం సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆదిలాబాద్ లోని టిటిడి కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా ఆదివాసి వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వాలు ఎన్నో మారుతున్నప్పటికీ ఆదివాసులకు రావలసిన ఫలాలు ఇంకా ఇంకా అందడం లేదన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదివాసుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఇల్లు లేని పివిటిజి లకు ఇల్లు మంజూరయ్యేలా రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి కి దృష్టికి తీసుకెళ్తా అన్నారు. ఇప్పటికే 1089 మందికి ఇల్లు మంజూరు చేశామని గుర్తు చేశారు. సంఘం అభివృద్ధికి ధనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. నాయకులు. కొడప సోనీ రావ్. మనవి గోవిందరావు దేకం రాము దేకం లక్ష్మణ్. గణపత్రావ్. జంగు గారికి నాయకులు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఆదివాసి సమస్యలు అలాగే ఉన్నాయని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు మానవజాతికి మూల కారణం ఆదివాసులు అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లోని రెవెన్యూ గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదివాసి సమాజానికి ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు...

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

## నియోజకవర్గ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు



మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డికి రాకి కడుతున్న కాంగ్రెస్ నాయకులు



బిజెపి నాయకులు మోహన్ రావు పటేల్, కు రాఖీ కడుతున్న సోదరి



ఎమ్మెల్యే రామారావు పటేల్ కు రాఖీ కడుతున్న సోదరి

నిర్మల్ జిల్లా ఆగస్టు 9 అమృత్ తెలంగాణ బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, పవార్ రామరావ్ పటేల్, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, నివాసాలలో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి వారి సోదరీమణులు రాఖీలు కట్టి ఆశీర్వచనాన్ని అందించారు. ముధోల్ ఎమ్మెల్యే సోదరి శాంతాబాయి అన్నకు రాఖీ కట్టి ఆశీర్వచనాన్ని అందించారు.లి ఎమ్మెల్యే తో పాటు అతని ఇద్దరు సోదరులు భీమ్ రావ్ పటేల్, దత్తారం పటేల్, కుమారులు, కూతుళ్ళ, మనుమలు, మనవరాలతో పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడుతూ అక్క తమ్ముడు, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రక్షాబంధన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. కుటుంబ సభ్యులంతా కలిసి ఉండాలని, రక్త సంబంధాలు మరింత బలపడాలని, మన హిందూ సంప్రదాయం లో పండుగలు ఉన్నాయన్నారు. నియోజకవర్గ ప్రజలకు, అక్క చెల్లెళ్లకు, ఆయన రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

సమీకృత జిల్లా కార్యాలయానికి సోలార్ విద్యుత్..
%వాష్ట్రఅఝు
దీఎ
రాష్ట్రఅఝు
ాబస్త్రబర్ 9, 2025
రాష్ట్రుతీవ
రాశీశ్రుతీ జూశీషవతీ టశీతీ అత్వస్త్రతీఖ్వస ఎఅర్‌తీఅషి శీటటఅఎవ..
–ాాఎజవతీఅంవఎవత్ –

# కొమురంభీమ్ పోరుగడ్డలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన ఆత్రం సుగుణక్క





అమృత్ తెలంగాణ కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి : కెరమేరి: కుమురంభీమ్ జిల్లా,కెరమేరి మండలం, జోడేఘాట్‌లో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించారు. మొత్తం 12 పోరుగ్రామాల ఆదివాసీ ప్రజలు సంస్కృతీ సంప్రదాయాలతో ఈ వేడుకను జరుపుకున్నారు. ఈ వేడుకకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క,మాజీ ఎంపీ సోయం బాపూరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారికి కుమ్రంభీం మనుమడు సోనేరావు తో పాటు పలువురు ఆదివాసి పెద్దలు, గుస్సాడిలు,సాంప్రదాయ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. కుమురంభీమ్ విగ్రహం, సమాధి వద్ద సాంప్రదాయ పూజలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సుగుణక్క మాట్లాడుతూ ఆదివాసీ హక్కులు, సంప్రదాయాల పరిరక్షణ కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఆదివాసీ సమాజం మన దేశ చరిత్రలో, సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. వారి భూమి,అటవి హక్కులు, జీవన విధానం కాపాడటం మనందరి బాధ్యత. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ఆదివాసీ ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పలు సంక్షేమ పథకాల ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు అని పేర్కొన్నారు. ఆదివాసులు అభివృద్ధి చెందాలని నిర్ణయించి ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం గుర్తించడం జరిగింది. భారత రాజ్యాంగం కల్పించిన ఆదివాసీ చట్టాలపై అవగాహన కల్పించడానికి ఆదివాసి దినోత్సవం ఒక వేదిక కావాలన్నారు. జల్.. జంగల్..జమీన్ కోసం పోరాటం చేసి ప్రాణ త్యాగం చేసిన కొమరంభీమ్ ఆశయాన్ని, భూమి బుక్తి విముక్తి కోసం పోరాటం చేసి అసువులు బాసిన ఇంద్రవెల్లి అమర వీరులు మరియు బిర్సాముండా, రాంజీ గోండ్, సమ్మక్క సారక్క త్యాగలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరోసారి గుర్తించి ఆదివాసీల హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్యాదక్షులు పెంధోర్ రాజేశ్వర్, ముఖ్య అతిథులు టీపీసీసీ ఉపాధ్యక్షులు ఆత్రం సుగుణక్క, విశిష్ఠ అదితి కుమ్ర సోనేరావు , ఆదితులు అమరాజ్ , సెల్విన్, నాయకులు అబ్దుల్ కలాం , కోవా ఇంద్ర, యశోద, విజయ, సుజయిత్ ఖాన్, మండడి లింగు, మహ్మద్, సునీల్,సంతోష్, గోవింద్ ,ప్రభుత్వ గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాలు మోతిరం , ఉపాధ్యాలు మానిక్ రావు, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, మార్లవాయి హైమన్ డార్ఫ్ గ్రామస్థులు కనక వెంకటేశ్వరావు , కనక కొద్దు , లింగు ,గణపతి, మరియు పన్నెండు గ్రామ పటేల్, దేవారి తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత జిల్లా కార్యాలయానికి సోలార్ విద్యుత్..



సూర్యాపేట :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ నీ వినియోగించుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సోలారైజషన్ చేయడంలో భాగంగా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసే విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనానికి సోలార్ విద్యుత్తును వినియోగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి వీడియో కాన్ఫరెన్స్ లో వివరించారు.

2023 లోనే సూర్యాపేట ఐ డి ఓ సి రూఫ్ టాప్ పై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా ప్రతిరోజు 372 కిలో వాట్ల విద్యుత్ జనరేట్ అవుతున్నదని తెలిపారు. ఈ విద్యుత్తు ను సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం లోని ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగిస్తున్నామని,కార్యాలయాలకు అవసరమైన విద్యుత్ డిమాండ్ ను తీర్చగలుగుతున్నదని వెల్లడించారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఇదివరకె సోలార్ సిస్టం అమలు చేస్తున్న జిల్లాలు ఇందుకు సంబంధించి సోలార్ ప్యానల్స్ చిత్రాలను, పూర్తి వివరాలతో సమాచారాన్ని పంపించాలని కోరారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సోలారైజషన్ కు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగానే గ్రామపంచాయతీ మొదలుకొని సెక్రటేరియట్ వరకు అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు.

ఇందుకు సంబంధించి ఆయా జిల్లాల వారీగా పూర్తి వివరాలను నిర్దేశించిన ప్రొఫార్మాలో పూర్తి చేసి ఈ నెల 18 లోగా పంపించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలు, అన్ని ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో పంపాలన్నారు. అలాగే ఖాళీ ప్రభుత్వ స్థలాలు వివరాలను సైతం పంపించాలని డిప్యూటీ సి ఎం చెప్పారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా రాష్ట్రంలో ఉన్న 6,70,000 ఎకరాల అటవీభూములకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు నిర్ణయించడం జరిగిందని, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని తయారు చేసి వారంలోగా పంపించాల్సిందిగా ఆదేశించారు. మూడేళ్లలో ఈ భూములన్నింటికీ సోలార్ విద్యుత్తును రెడ్ కో ఆధ్వర్యంలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల సోలారైజేషన్ కు సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున ప్రభుత్వ ప్రాధాన్య పథకాలలో ఒకటిగా తీసుకొని జిల్లా కలెక్టర్లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి వివరాలను పంపించాలని, అలసత్వం ప్రదర్శించవద్దని చెప్పారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి అన్ని ఖాళీ భూముల వివరాలు పంపించాలన్నారు. ఉదాహరణకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కెనాల్స్ కు ఇరువైపులా వాహనాలు వెళ్లే విధంగా స్థలాన్ని వదలడం జరిగిందని, కిలోమీటర్ల మేర స్థలం అందుబాటులో ఉంటుందని, అందువల్ల ఈ స్థలాలలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసేందుకు పరిశీలించి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ ప్యానెళ్లు ఏర్పాటు చేసేందుకుగాను వివరాలు పంపాలన్నారు. మండలంలో సుమారు 135 నుండి 140 వరకు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని, వీటన్నిటిపై సర్వే నిర్వహించి పూర్తి సమాచారాన్ని పంపించాలని కోరారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్, రెడ్ కో, సింగరేణి ఎం డి ,వి సి లు, పాల్గొన్నారు.

# ధర లేకబత్తాయి రైతులు విలవిల

పెద్దవూర :అమృత్ తెలంగాణ: నల్లగొండ జిల్లాలో బత్తాయి సాగు ఎక్కువగా ఉంటుంది. మెట్ట ప్రాంతాల్లో రైతులు ఎక్కువగా పండ్ల తోటలు వేస్తుంటారు. సుమారు 35 ఏండ్లుగా ఇక్కడ బత్తాయి తోటలు సాగులో ఉన్నాయి. 2007-08 సంవత్సరంలో అత్యధికంగా 3.4 లక్షల ఎకరాల్లో సాగైంది. ఆ తర్వాత అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి విపత్తులతోపాటు కరెంటు సమస్య, మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో దళారుల బెడద అధికమై లాభాలు తగ్గి నష్టాలు వచ్చాయి. ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సాగు 1.50లక్షల ఎకరాలకు పడిపోయింది. ఎక్కువ మంది వరి సాగుకు మొగ్గుచూపడంతో ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 75 వేల ఎకరాల్లో మాత్రమే బత్తాయి తోటలు ఉన్నాయన్నది అధికార వర్గాల సమాచారం. ఈ తోటల రైతులు సైతం ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నల్లగొండ మండలం, పెద్దవూర మండలం ఉట్లపల్లి, పులిచర్ల, పినవూర, బట్టుగూడెం, బసిరెడ్డిపల్లి, పెద్దవూర, వెల్మగూడెం, చలకుర్తి, గర్నెకుంట, సంగారం, పోతునూరు, పర్వేదుల, బోనూతల, కోమటికుంట తండా గ్రామాల్లో బత్తాయి తోటలు ఎక్కువగా వున్నాయి.



భారీగా తగ్గిన ధరలు

బత్తాయిలో కత్తెర, సీజన్ కాయ అని రెండు దఫాలుగా దిగుబడి వస్తుంది. కత్తెర కాయ ఫిబ్రవరి నుంచి మే వరకు, సీజన్ కాయ ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు దిగుబడి వస్తుంది. జిల్లా నుంచి బత్తాయిని హైదరాబాద్‌తోపాటు మెజార్టీ భాగం ఢిల్లీ మార్కెట్‌కు ఎగుమతి చేస్తుంటారు. ఢిల్లీ మార్కెట్ ఆధారంగా ఇక్కడి వ్యాపారులు రేట్ డిసైడ్ చేస్తుంటారు. ప్రస్తుతం సీజన్ కాయ వస్తున్నది. సాధారణంగా కత్తెర కాయకు మార్కెట్‌లో మంచి ధర ఉంటుంది. కత్తెరలో టన్ను బత్తాయికి రూ.25వేల నుంచి 40వేల వరకు పలుకుతుంది. కానీ ప్రస్తుతం రూ.12వేల నుంచి 18 వేలకు మించడం లేదు. దిగుబడి లేనప్పుడు మార్కెట్‌లో డిమాండ్ పెరగాల్సిన తరుణంలో రెగ్యులర్‌గా వచ్చే ధర కూడా రాకపోవడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు అంటున్నారు.

ప్రభుత్వ అజమాయిషీ ఏది?

బత్తాయి రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వానికి పట్టింపు లేకుండా పోయింది. నల్లగొండ శివారులోని ఎస్ఎల్‌బీసీ స్థలంలో బత్తాయి మర్కెట్ ఏర్పాటు చేశారు. బయట మంచి ధర ఉన్నప్పుడు రైతులకు ఇబ్బంది లేదు. ధర లేని సమయంలో మార్కెట్ ద్వారా రైతులకు అండగా నిలవాలన్నదే బత్తాయి మార్కెట్ ఉద్దేశం. కానీ అలాంటి చర్యలేవీ ప్రభుత్వం వైపు నుంచి కనపడటం లేదు. అందుకే వ్యాపారుల మాయాజాలంలో బత్తాయి రైతులు విలవిల్లాడుతున్నారు. ప్రస్తుత ధరల తగ్గింపుపై ఉద్యానవన శాఖ అధికారులు సైతం తమకూ మార్కెట్ పరిస్థితి ఏంటో అంతుచిక్కడం లేదని చెప్తుండటం గమనార్హం.

ఏపీలో టన్నుకు రూ.30వేల నుంచి 25 వేలు

వేలకు వేలు ఖర్చు పెట్టి బోర్లు వేయించినా వేసవిలో చుక్క నీరు అందలేదు. 2024 వేసవిలో బత్తాయి టన్ను ధర రూ.30 వేలు పలికితే, 2025 వేసవిలో రూ.18 వేలకే కొన్నారు. దళారీ వ్యవస్థను అరికట్టేందుకు నేరుగా రైతులే పంట అమ్ముకునేందుకు ప్రభుత్వం సదుపాయాలు కల్పించాలి. పక్క రాష్ట్రంలోని అనంతపురం, కర్నూల్ జిల్లాల్లో టన్ను రూ.30 వేలకు పోతుంటే.. మన రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా దళారులు రూ.18 వేలకే కొంటూ రైతులను మోసం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి బత్తాయి రైతులను అన్నివిధాలుగా ఆదుకోవాలి.

దండ సుధాకర్‌రెడ్డి, రైతు,
పర్వేదుల (పెద్దవూర మండలం)

పెట్టుబడి కూడా వచ్చేట్టు లేదు..?

బత్తాయి పంట దిగుబడి సరిగ్గా రాలేదు. రేటు కూడా లేదు. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. గతంలో ప్రతి ఏడాదీ సీజన్ క్రాప్‌లో 80 టన్నులు, కత్తెరలో 30-35 టన్నుల దిగుబడి వచ్చేది. ఈసారి టన్ను దిగుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపిస్తలేదు. దానికి తోడు రేటు రూ.15-18 వేలే ఉండటంతో కనీసం పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఆవుల రవీందర్‌రెడ్డి, రైతు (బట్టుగూడెం)

# భువనగిరిలో ఘనంగా జిల్లా స్థాయి ప్రపంచ ఆదివాసి దినోత్సవం..




భువనగిరి :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, పగిడిపల్లిలో శనివారం జిల్లా స్థాయి ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఐక్యరాజ్యసమితి 1994లో తీర్మానించిన ప్రకారం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ దినోత్సవం, గిరిజన సమాజం యొక్క గొప్ప చరిత్ర, సంప్రదాయాలు, సంస్కృతిని గుర్తించడమే కాకుండా, వారి హక్కులు, అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణపై దృష్టి సారించే ఒక వేదికగా నిలుస్తుంది. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి టి. నాగి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన, గిరిజన సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో ప్రభుత్వ పథకాలు, విద్యా అవకాశాలు మరియు ఉపాధి సదుపాయాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్య అతిథులు శంకర్ నాయక్, గణేష్ నాయక్, సంతోష్ నాయక్, మోహన్ బాబు రాజు నాయక్, రాజేష్ నాయక్, చిరంజీవి, కుతాడీ సురేష్, భాస్కర్ నాయక్ పాల్గొని, గిరిజన సమాజ హక్కులు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, యువతలో విద్య మరియు నైపుణ్యాభివృద్ధి అవసరంపై పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, వార్డెన్లు, హాస్టల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంజుల..




భువనగిరి :అమృత్ తెలంగాణ: భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రాఖీ పండుగ సందర్భంగా భువనగిరి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్తంశెట్టి మంజుల రాఖి కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వలిగొండ తాజా మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ పోత్తం శెట్టి వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు మూఢనమ్మకాలను వీడాలి..


సూర్యాపేట :అమృత్ తెలంగాణ: ఆది వాసీలు జాతి మూలాలను మరువకుండా తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ మూడనమ్మకాలను వీడి ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి శంకర్ అన్నారు. ప్రపంచ, ఆదివాసీ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా శనివారం గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.సంత్ సేవాలాల్ సూచించిన నియమాలను ఆచరిస్తూ జీవింతంలో ముందుకు సాగాలన్నారు. ఆదివాసీల హక్కులు తెలుసుకొని ప్రభుత్వాలు కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. మన గుర్తులను, సంప్రదాయాలను సంరక్షించే ప్రయత్నం చేయాలని మన వేషధారణ, గోర్ బాషను కాపాడుకోవాలన్నారు. జ్ఞానం సంపాదించుకునేందుకు తహతహలాడుతూ మూడనమ్మకాలను వీడి పేదరికం నుంచి బయటపడాలన్నారు. అనంతరం విద్యార్థినీలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆలరించాయి. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ వసతి గృహం అధికారులు సాయి రాములు,లింగయ్య తదితర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏంటి జాన్వి ఫన్ కోసమే అలా చేస్తుందా..?



బాలీవుడ్ స్టార్ తనయ జాన్వి కపూర్ సినిమాతో ఈక్వల్ గా సోషల్ మీడియాలో తన పాపులారిటీ చూపిస్తుంది. సినిమాల లెక్క ఎలా ఉన్నా సరే సోషల్ మీడియా క్రేజ్ తోనే ఆమె అదరగొట్టేస్తుంది. అయితే జాన్వి మాత్రం రివర్స్ లో తను సోషల్ మీడియాని అసలు పట్టించుకోనని అంటుంది. జాన్వి కపూర్ ఇన్ స్టాగ్రాం లో 20 మిల్లియన్లకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. వారిని అలరించేందుకే రకరకాల ఫోటో షూట్స్ చేస్తుందేమో అనుకుంటే అసలు తను సోషల్ మీడియాని పట్టించుకోను.. తను కేవలం ఫన్ కోసమే ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేస్తానని అంటుంది. గ్లామర్ ట్రీట్ తో ఫాలోవర్స్ ని వెర్రి వాళ్లని చేస్తున్న జాన్వి ఈ ఫోటోలు కేవలం ఫన్ కోసమే అంటూ చెప్పి షాక్ ఇచ్చింది. తను ఎంత సరదాగా ఫోటోలు షేర్ చేసినా ఫాలోవర్స్ మాత్రం వాటిని చాలా సీరియస్ గా ఫాలో అవుతున్నారు. జాన్వి ప్రతి ఫోటో షూట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ వస్తున్నాయి. గ్లామర్ ఎటాక్ లో జాన్వి తన ప్రత్యేకతని చూపిస్తుంది. స్టార్ కూతురు అయ్యుండి ఇలా రెచ్చిపోతే నెటిజెన్లు దారుణంగా కామెంట్స్ చేస్తారని తెలిసినా తను అనుకున్నది చేయడంలో వెనక్కి తగ్గట్లేదు జాన్వి కపూర్. అయితే ఈ ఫోటోలు అంతా కూడా తను కావాలని కాకుండా చాలా సరదాగానే షేర్ చేస్తున్నా అని చెప్పుకొచ్చింది. రీసెంట్ గా మిలి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన జాన్వి ఆ సినిమా ఫలితం ఎలా ఉన్నా ఆమె నటనకు మంచి మార్కులు కొట్టేసింది. ఇక సౌత్ సినిమాల మీద జాన్వి ప్రత్యేక ఆసక్తి చూపిస్తుంది. ఛాన్స్ వస్తే తెలుగు సినిమాలో చేయాలని అనుకుంటుంది అమ్మడు. ఇక్కడ ఎన్.టి.ఆర్ తో జత కట్టాలని జాన్వి ఇంట్రెస్ట్ చూపిస్తుంది. సినిమాల్లో కన్నా జాన్వి తన ఫోటో షూట్స్ లోనే తన అందాలకు పని చెబుతుంది. గ్లామర్ షో విషయంలో తనకంటూ ఒక పర్ఫెక్ట్ స్కెచ్ ఉన్నట్టుగా జాన్వి మాటలని బట్టి అర్థమవుతుంది. రోజు రోజుకి తన స్కిన్ తోనే ఫాలోవర్స్ ని తన బుట్టలో పడేసుకుంటున్న అమ్మడు సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా తన క్రేజ్ కొనసాగిస్తుంది.

# టాలీవుడ్‌పై చాలా ఆశలు పెట్టుకుంది..!



ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తాను టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌ను అని, తనకు తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి అధికంగా ఆఫర్లు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. మెగాస్టార్ చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' సినిమాలో బాస్ పార్టీ, బాలకృష్ణతో 'డాకు మహారాజ్' సినిమాలో దబిడి దిబిడి సాంగ్ చేయడం ద్వారా టాలీవుడ్‌లో మోస్ట్ పాపులర్ ఐటెం సాంగ్ హీరోయిన్‌గా ఊర్వశి రౌతేలా నిలిచింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోల సినిమాల్లో ఐటెం సాంగ్ అనగానే ఈ అమ్మడి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఊర్వశి రౌతేలా మాస్ ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చింది. ఇప్పటి వరకు తెలుగులో ఈమె చేసిన దాదాపు అన్ని సాంగ్స్ మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఎక్కువ ఆఫర్లు వస్తున్నాయి. పైగా హీరోయిన్స్ రేంజ్‌లో ఈమె పారితోషికంను అందుకోవడం కూడా కలిసి వచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. పారితోషికం భారీగా దక్కుతున్న నేపథ్యంలో టాలీవుడ్‌లో ఐటెం సాంగ్స్ చేసేందుకు ఈమె చాలా ఆసక్తిగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తాను టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌ను అని, తనకు తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి అధికంగా ఆఫర్లు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో తాను బిజీ స్టార్ అన్నట్లుగా జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన గొప్ప తాను తెగ చెప్పుకుంది. చాలా మంది దర్శకులు నన్ను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి సినిమాల్లో నన్ను నటింపజేసేందుకు పోటీ పడుతున్నారంటూ కాస్త అతిగా వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఊర్వశి రౌతేలా చేసిన ఈ వ్యాఖ్యల గురించి ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. 60 డేస్ ప్లాన్! డాకు మహారాజ్ తర్వాత ఊర్వశి కొత్త సినిమాలతో వచ్చిందే లేదు. బ్లాక్ రోజ్ అనే సినిమాలో నటిస్తుంది. కానీ అది ఎప్పటికీ వస్తుంది అనే విషయమై క్లారిటీ లేదు. అయినా కూడా ఈ అమ్మడు టాలీవుడ్‌లో తనకు వచ్చే అవకాశాల గురించి, ముందు ముందు చేయబోతున్న సినిమాల గురించి చాలానే ఆశలు పెట్టుకుని ఉంది. హిందీలో ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ టాలీవుడ్ పైనే ఈమెకి మోజు ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్‌గా పేరు దక్కించుకున్న ఈ అమ్మడు హీరోయిన్‌గానూ ఆఫర్లు వస్తాయేమో అనే నమ్మకంతో కనిపిస్తుంది. ముందు ముందు ఈ అమ్మడి జోరు ఏ రేంజ్‌లో ఉంటుందో చూడాలి. 2013లో సింగ్ సాబ్ ది గ్రేట్ అనే సినిమాతో బాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఈ అమ్మడు దశాబ్ద కాలంలోనే అత్యధిక సినిమాల్లో నటించి మెప్పించింది. పలు సినిమాల్లో గెస్ట్ అప్పియరెన్స్, ప్రత్యేక సాంగ్స్ చేయడం ద్వారా కూడా మరింతగా పాపులారిటీని సొంతం చేసుకుంది. తమిళ్‌లో ఈమె ది లెజెండ్ అనే సినిమాలో ముఖ్య పాత్రలో నటించింది. ఆ తర్వాత తమిళ్ నుంచి ఆఫర్లు వచ్చినా కొన్ని కారణాల వల్ల తిరస్కరించినట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి ఊర్వశి రౌతేలా హిందీ, తమిళ్, తెలుగు, బెంగాలీ భాషల్లోనూ నటించడం ద్వారా పాపులారిటీ సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం ఈమెకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో తెలుగు సినిమాలను ఎక్కువ చేయాలని ఆశ పడుతోంది.

# మమితా బైజు డిమాండ్ బాగుంది..!



ఐతే ఎవరైనా హీరోయిన్ తెలుగులో కాస్త క్రేజ్ తెచ్చుకుంటే చాలు వాళ్లకి వరుస ఆఫర్లు వస్తాయి. ప్రేమలు సక్సెస్ తో మమితాకు అలాంటి ఆఫర్లు వచ్చాయి. ప్రేమలు సినిమాతో సౌత్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది క్యూట్ బ్యూటీ మమితా బైజు. దాదాపు ఏడెనిమిది ఏళ్లుగా మళయాళంలో నటిస్తూ వచ్చిన మమితా బైజు అక్కడ ఒక మోస్తారు క్రేజ్ తో కెరీర్ కొనసాగిస్తుండగా ప్రేమలు సినిమా ఎప్పుడైతే రిలీజైందో అప్పటి నుంచి అక్కడ మిగతా భాషల్లో కూడా అమ్మడి పాపులారిటీ పెరిగింది. తన క్యూట్ లుక్స్ తో యూత్ ఆడియన్స్ కి ఫేవరెట్ హీరోయిన్ అయ్యింది మమితా బైజు. ప్రేమలుతో తెలుగు యువత మనసులు కూడా గెలుచుకుంది ఈ చిన్నది. ఐతే ఎవరైనా హీరోయిన్ తెలుగులో కాస్త క్రేజ్ తెచ్చుకుంటే చాలు వాళ్లకి వరుస ఆఫర్లు వస్తాయి. ప్రేమలు సక్సెస్ తో మమితాకు అలాంటి ఆఫర్లు వచ్చాయి. కానీ అప్పటికే ఆమె తమిళం, మలయాళ భాషల్లో సినిమాలు ఓకే చేయడం వల్ల ఇక్కడ సినిమాలు కుదరలేదు. ఐతే మమితాకు కూడా పర్సనల్ గా తెలుగు సినిమాల్లో నటించాలన్న ఆలోచన ఉందని తెలుస్తుంది.




# చూపు తిప్పుకోనివ్వని అందం.. 90ఎంఎల్ ఇచ్చినంత కిక్



తెలుగు లో 90ఎంఎల్ సినిమా తో పాటు ఛలో ప్రేమిద్దాం సినిమాలను చేసిన ముద్దుగుమ్మ నేహా సోలంకి. ఈ అమ్మడు మెల్ల మెల్లగా టాలీవుడ్ ప్రేక్షకులకు చేరువ అవుతోంది. అందమైన ఈ అమ్మడి యొక్క అందాల గురించి ఎంత మాట్లాడుకున్నా తక్కువే అన్నట్లుగా ఈ ఫోటో చూస్తుంటే అనిపిస్తుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత పీక్స్ లో ఉంది. తాజాగా ఈ ఫోటోను షేర్ చేసి తనకంటే గొప్ప అందగత్తె ఉందా అన్నట్లుగా నేహా సోలంకి ఛాలెంజ్ విసిరినట్లు గా ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ముద్దుగుమ్మ యొక్క అందం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. క్లీ వేజ్ షో తో పాటు నడుము అందం ను సైడ్ యాంగిల్ లో చూపిస్తూ మతులు పోగొడుతున్న ముద్దుగుమ్మ అందాల విందు కు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. ఈ అమ్మడి యొక్క సినిమాల విషయానికి వస్తే గూడుపుఠాణి సినిమాలో నటిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com